02ATP27_02ATP27.qxd 16-10-2025 PM 10:14 Page 1



## ఫిజియో థెరపీ పై అవగాహన కార్య క్రమం



ఫిజియోథెరపీ పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండలంకేంద్రంలోని జనని మండల సమాఖ్య కార్యాలయం నందు ఏపియం సీసీలు విఓఎ లకు ఫిజియో థెరపీ పైన అవగాహన శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుండి వచ్చిన డాక్టర్స్ డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ రమేష్ హాజరై ఫిజియోథెరపీ పై అవగాహన మరియు శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో విఓ ఎ లు,సి సి లు తిప్పే స్వామి, శ్యామన్న,దోన తిమ్మప్ప, ఫ్‌పిపిఓలు వేణుగోపాల్, ఏపీఎం వీర నారప్ప , ప్రతాప్ యంయస్ఎలు పాల్గొనడం జరిగింది.

## ట్రైనీ ఎస్సైగా కే చైతన్యస్వరూపిణి



ట్రైని ఎస్ఐ చైతన్య స్వరూపిణి

బ్రహ్మ సముద్రం అక్టోబర్ 16 ప్రభాతవార్త

బ్రహ్మ సముద్రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు ట్రైనీ ఎస్సైగా కే చైతన్యస్వరూపిణి జాయిన్ అయ్యారు ఈ మే ఒక నెలరోజుల స్టేషన్నందు కేసుల విషయంపై తర్ఫీదుపొందడం జరుగుతుందని తెలియ చేశారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

కంబదూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త



సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో సూర్యనారాయణ

కంబదూరు మండలం మర్రి మాకులపల్లి లోని గ్రామ వార్డు సచివాలయాన్ని గురువారం ఎంపీడీవో సూర్యనారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది హాజరు పనితీరుపై ఆరా తీశారు. ప్రజలకు అందుతున్న సేవలు గూర్చి సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. అనంతరం అదే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. ఎంపీడీవో వెంట స్థానిక సర్పంచ్ బాపూజీ తదితరులు ఉన్నారు.

## భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహణ

కంబదూరు, అక్టోబర్ 16 , ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు రోజా పుష్పలత

కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామంలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రాంగణంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మట్టి నమూనా సేకరణ విశ్లేషణ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు రోజా పుష్పలత హాజరయ్యారు. విద్యార్థులకు మట్టి ఆరోగ్య ప్రాధాన్యత , మట్టి పరీక్ష విశ్లేషణ వల్ల రైతుల తమ పొలాల మట్టి యొక్క ఆరోగ్య స్థితి తదితర అంశాలపై వారు మాట్లాడుతూ అవగాహన కల్పించారు. పంట పొలాలకు ఎరువులను ఉపయోగించే పద్ధతులను , పంట దిగుబడి గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పార్వతి దేవి, పాఠశాల ఉపాధ్యాయులు రంగమ్మ, లలితమ్మ , మట్టి పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరి, మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్, ఏఈఓ రాము,రైతు సేవా కేంద్రం సిబ్బంది విజయబాయి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పై అవగాహన

పుట్టపర్తి రూరల్ అక్టోబర్ 16 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సిబ్బంది

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్, మహిళా శిశు సంక్షేమ జిల్లా అధికారిణి వారి ఆదేశాలమేరకు, పుట్టపర్తి మండల పరిధి లోని బ్రాహ్మణపల్లి 2 అంగన్వాడీ కేంద్రం లో పోషణ మాహ్ ముగింపు సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం పై అవగాహన నిర్వహించారు. ఈ సమావేశం లో సూపర్వైజర్ సుజాతమ్మ మాట్లాడుతూ గర్భవతని తెలిసిన వెంటనే అంగన్వాడీ కేంద్రం లో పేరునమోదు చేయించుకోవాలని, ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని, ఐరన్ మాత్రలు, కాల్షియమ్ మాత్రలు వేసుకుంటూ మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, కాన్పు సమయానికి 12 గ్రాముల హిమోగ్లోబిన్ ఉండేలాగా చూసుకోవాలని, అంగన్వాడీ కేంద్రం లో ఇస్తున్న పౌష్టికాహారాన్ని ఎవరికైతే ఇస్తున్నారో వాళ్లే ఉపయోగించుకోవాలని, కాన్పు కి దగ్గర లో ప్రభుత్వ ఆసుపత్రిని గుర్తించి పెట్టుకుని డెలివరీ తేదీ కి ముందే డాక్టర్ ని సంప్రదించి అడ్మిషన్ అవ్వాలని, కాన్పు అయిన తర్వాత వెంటనే బిడ్డ కు ముర్రుపాలు పట్టించాలని, తద్వారా పిల్లలలో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని, 6 నెలల వరకూ కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఎటువంటి ద్రావనాలు కానీ, నీరు కానీ ఇవ్వకూడదని, 6 నెలల తర్వాత మొదట జారుడుగా వున్న ఆహారపదార్థాలతో అనగా రాగి సరి లాంటి వాటితో అనుబంధ పోషకాహారం మొదలు పెట్టి తల్లిపాలు కనీసం రెండు సంవత్సరాల వరకూ తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. క్రమం తప్పకుండా పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేయిస్తూ పరిశుభ్రత పాటిస్తూ మంచి పౌష్టికాహారం ఇంటిలోనే తయారు చేసి తినిపించాలని తెలిపారు. జంక్ ఫుడ్స్ ని పిల్లలకు పెట్టడం వల్ల పిల్లలలో ఊబకాయం వస్తుందని తద్వారా పిల్లలు తోటి పిల్లలలో అవహేళన కు గురి అవుతూ నేర్చుకోవడం లో వెనుకబడడమే కాకుండా అనారోగ్య సమస్యలు ఎదురు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు ఇందులత, ఉమా, అనిత, తల్లులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

గుత్తి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



మహిళ తీవ్రంగా గాయపడిన దృశ్యం

గుత్తి శివారులోని బసినేపల్లి సమీపంలో ద్విచక్రవాహనం అదుపు తప్పడంతో ఖుర్షీదా అనే మహిళ తీవ్రంగా గాయపడింది. గుంతకల్లు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన ఈమె తన భర్త నబిరసూల్‌తో కలిసి గ్రామంలో వేడుకలకు హాజరయ్యారు. తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడిన ఆమెకు స్థానికంగా చికిత్స అనంతరం జిల్లా కేంద్రానికి తరలించారు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మా వీధిలో డ్రైనేజీని ఏర్పాటు చేయండి

లేపాక్షి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



వినతిపత్రం అందచేస్తున్న కాలనీవాసులు

లేపాక్షి మండలం కల్లూరు ఎస్‌సి కాలనీలో తమ వీధికి మంజూరైన డ్రైనేజీనే వెంటనే పూర్తి చేయాలని కాలనీవాసులు సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బందికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వీధిలో ఇంతవరకు డ్రైనేజీని ఏర్పాటు చేయలేదన్నారు. పలుమార్లు కలెక్టర్‌కు, సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మా వీధికి డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. అయితే ఆ వీధిలోని ఓ వ్యక్తి డ్రైనేజీని వేయకుండా అడ్డుపడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రహదారి పక్కన సర్వే నిర్వహించి డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. లేకపోతే సచివాలయంతో పాటు ఎంపిడిఓ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామని కాలనీవాసులు హెచ్చరించారు. దీంతో త్వరతగతిన సర్వే నిర్వహించి డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడతామని ఇంజనీరింగ్ సిబ్బంది తెలిపారు.

## ఉప్పరపల్లిలో వైకాపా జెండా ఆవిష్కరణ

లేపాక్షి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



వైకాపా జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక ఆవిష్కరించారు. గురువారం లేపాక్షి మండల కన్వీనర్ నిస్సార్‌అహ్మద్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు ఆదరణ పెరుగుతోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి వైకాపా మరింత బలపడి స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచు, ఎంపిటిసి స్థానాలను కైవసం చేసుకుంటుందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వైకాపా నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులను బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తోందన్నారు. ఇలాంటి కేసులకు భయపడే ప్రసక్తి లేదని ఆమె పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త కూటమి ప్రభుత్వ తీరును ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో టిడిపి కార్యకర్త మృతి

### -మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు

చిలమత్తూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండలంలోని పాతసామలవల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వడ్డే సురేష్ అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు పరామర్శించారు. అదేవిధంగా ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకుడు జి.లక్ష్మినారాయణయాదవ్ టిడిపి కార్యకర్త సురేష్ కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సురేష్ కుటుంబాన్ని. పరామర్శించారు.

## ఘనంగా ఎమ్మెల్యే జయరాం జన్మదిన వేడుకలు

### -అనాధాశ్రమంలో భోజనం వితరణ

గుత్తి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



ఆశ్రమంలో భోజనం వడ్డిస్తున్న దృశ్యం

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జన్మదిన వేడుకలను గురువారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్‌కట్ చేశారు. అనంతరం కొత్తూరులో ఉన్న స్వీట్ సేవియర్ మెమోరియల్ ట్రస్ట్ అనాధాశ్రమంలో పేదలకు భోజన వసతి కల్పించారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, మాజీ కమ్మ సంఘం అధ్యక్షుడు బోర్‌వెల్ నాగరాజ్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు, చికెన్‌శీనా, మోడల్‌స్కూల్ విద్యాకమిటీచైర్మన్ పవన్‌కుమార్, టిడిపి నాయకులు వేణుగోపాల్, ఎస్ఎం బాష, సుంకన్న, హెచ్ఎం జిలాన్, సుధాకర్, కంబగిరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గో ఉత్పత్తులపై శిక్షణ తరగతులు

### -మారెమ్మ ఆలయంలో రెండు రోజుల తరగతులు...గ్రామ వికాస్ జిల్లా సంయోజక్ డాక్టర్ దేవిరాజ్‌స్వామి



వివరాలు వెల్లడిస్తున్న నిర్వాహకులు డాక్టర్ దేవిస్వామి

గోరంట్ల, అక్టోబర్ 16 ప్రభాతవార్త

గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లిలో వెలసిన శ్రీమారెమ్మదేవి ఆలయంలో ఈ నెల 26, 27 తేదీల్లో రెండు రోజుల పాటు గోవు ఉత్పత్తులపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు శ్రీమారెమ్మదేవి ట్రస్ట్ చైర్మన్, గ్రామ వికాస్ జిల్లా సంయోజక్ డాక్టర్ బి.దేవిరాజ్‌స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గో ఉత్పత్తుల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని స్థానిక ప్రాంత గోసేవ ప్రముఖ్ రామ్‌జీ అధ్వర్యంలో గోరంట్ల ఖండలోని గుమ్మయ్యగారిపల్లి శ్రీమారెమ్మ దేవాలయంలో గో ఉత్పత్తుల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని గ్రామ వికాస్ సమితి గ్రామాల్లోని కార్యకర్తలు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందని డాక్టర్ దేవిరాజ్‌స్వామి పేర్కొన్నారు.

## జయంతి వేడుకల్లో పాల్గొన్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

డి.హిరెహాళ్ అక్టోబరు 16 ప్రభాతవార్త



వాల్మీకి చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు ఆ సేవాసమితి ఉపాధ్యక్షులు మలకన్న తదితరులతో కలిసి మహర్షి శ్రీవాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం రాయదుర్గం మండలం కొంతానపల్లి గ్రామంలో వాల్మీకి సామాజికవర్గం ఆధ్వర్యంలో ఆ గ్రామ వాల్మీకి సంఘం సభ్యులు, ఆ సామాజిక వర్గం పెద్దలు మహర్షి శ్రీ వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ గ్రామ కమిటీ ఆహ్వానం మేరకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి ఉపాధ్యక్షులు, ఆ సేవా సమితి ప్రధాన నలహాదారులు తలారి రాజప్ప, పై తోట రఘు, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్ లతో కలిసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఆ గ్రామ సంఘం కమిటీ సభ్యులతో కలిసి మహర్షి శ్రీవాల్మీకి చిత్రపటానికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకొని జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు మాట్లాడుతూ ఇతర సామాజిక వర్గాల వారు మెచ్చుకునేలా, ఆయా సామాజిక వర్గాల వారికి ఇబ్బందులు కలిగించకుండా మనమహర్షి వాల్మీకి వేడుకలను జరుపుకోవాలని ఆగ్రామ వాల్మీకి సంఘం కమిటీ సభ్యులకు, పెద్దలకు ఆయన సూచించారు. మహర్షి శ్రీ వాల్మీకి జయంతి వేడుకలను సామారస్యంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా ప్రశాంతంగ జయంతి ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన తెలిపారు.



అధ్యక్షులు తదితరులను సన్మానిస్తున్న దృశ్యం

## యర్రగుంటలో పోషణ ముగింపు మాసోత్సవాలు .. సిడిపిఓ నాగమణి



ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఓ నాగమణి

కనేకల్లు అక్టోబర్ 16 ప్రభాతవార్త

ప్రజలందరూ ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని పోషణ మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో సిడిపిఓ నాగమణి ప్రజలకు సూచించారు. జంక్ ఫుడ్ మరియు ఒబేసిటీ అధిక బరువు పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. కనేకల్ మండలపరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జంక్‌ఫుడ్ అవగాహన మరియు ఒబిసిటీనివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమణి మాట్లాడుతూ ప్రజలందరిలో ఆరోగ్యంపై అవగాహన పెరగాలి, మన పిల్లలు జంక్ ఫుడ్ కంటే ఇంటి ఆహారం, పోషకాహారం తినే అలవాటు చేసుకోవాలిఅన్నారు . అలాగే పిల్లలకు చిప్స్, బర్గర్లు, సాఫ్ట్ డ్రింక్స్, పిజ్జా, ప్యాకేజ్డ్ ఫుడ్స్ వంటి జంక్ ఫుడ్స్ అధిక చక్కెర, కొవ్వు, ఉప్పు కలిగి ఉండి శరీరానికి అవసరమైన పోషకాలు అందవని అన్నారు.పిల్లలకు చిన్న వయసు నుండే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెంపొందించుకోవడం చాలా అత్యవసరం , జంక్ ఫుడ్ తీసుకుంటే దీర్ఘకాలంలో ఒబిసిటీ, డయాబెటిస్,రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు కలగవచ్చని హెచ్చరించారు. జంక్ ఫుడ్ తినే అలవాటు మన పిల్లల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తోంది. ఆరోగ్యకరమైన జీవన విధానం కోసం సమతుల ఆహారం, పండ్లు, కూరగాయలు, పాలు, ధాన్యాలు వంటి పోషకాహారం తీసుకోవాలి. ఇంటి వంటకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఒబిసిటీని నివారించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వన్నూరమ్మ పిహెచ్‌సి హెల్త్‌సూపర్వైజర్ నరసింహులు, స్థానిక తెలుగుదేశం నాయకులు రమేష్, తిమ్మారెడ్డి స్టాఫ్‌నర్స్ గర్భిణీ స్త్రీలు బాలింతలు గ్రామ ప్రజలు బాల బాలికలు, సెక్టర్ సూపర్వైజర్ గీత, ఈశ్వరమ్మ ,అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు కార్యక్రమం ముగింపులో పాల్గొన్న తల్లులు, యువతులు మరియు అంగన్వాడీ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేసి, రాబోయే రోజుల్లో ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు సిడిపిఓ తెలిపారు.

## ఎర్రగుంట ప్రధానోపాధ్యాయురాలు లలితమ్మ కన్నుమూత



ఎస్. లలితమ్మ (ఫైల్‌ఫోటో)

కనేకల్లు అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండలం పరిధిలోని ఎర్రగుంట గ్రామం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా గతంలో సేవలందించిన ఎస్. లలితమ్మ శనివారం జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, బెంగళూరులోని రామయ్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం తుది శ్వాస విడిచారు.వారి ఆకస్మిక మరణ వార్త తెలిసి యర్రగుంట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మాజీ విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని సిబ్బంది సంతాపం తెలిపారు.

## జీఎస్టీ తగ్గుదలపై చెరుకూరు గ్రామంలో అవగాహన

రొద్దం. అక్టోబర్ 16 ప్రభాతవార్త.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు అధికారులు

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ గురించి తెదేపా నాయకులు అధికారులు చెరుకూరు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశాల మేరకు సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా చెరుకూరు గ్రామంలో ఇంటింటా తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ మంత్రి సవిత చేసిన చేయబోతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేయడం జరిగింది ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఈ రోజున ప్రతి వస్తువు మీద ధరల తగ్గుదలపై గ్రామ గ్రామాన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు అధికారులు గ్రామ ప్రజలకు జీఎస్టీ తగ్గుదలపై ప్రజల్లో జీవన ప్రమాణాలను మెరుగుపడే దిశగా అవగాహన కల్పించాలని తెదేపా నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నరహరి మాధవ నాయుడు చిన్నపయ్య వెంకటరామిరెడ్డి అశ్వర్థ నారాయణ మారెప్ప సానిపల్లి వెంకటేష్ గ్రామస్తులు క్రిస్టఫర్ నాగరాజు చౌడప్ప అంజి మురళి ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్ గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకు స్వాగతం పలికిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

### -సూపర్ సేవింగ్స్-సూపర్ జీఎస్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రానికి ప్రధాని



ప్రధానమంత్రి నరేంద్ర మోదీకు స్వాగతం పలుకుతున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, అక్టోబర్ 16 ప్రభాతవార్త

దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్వాగతం పలికారు. కర్నూల్ జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామ సమీపంలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొనడానికిగాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉదయం ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకోగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్‌తో కలిసి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్వాగతం పలికారు.

## నేడు మడకశిరలో పర్యటించనున్న కేంద్రమంత్రి

రొళ్ల అక్టోబర్16 ప్రభాతవార్త :



మండల కన్వీనర్ ఈరన్న

నేడు మడకశిరలో కేంద్ర రైల్వే జల వనరుల శాఖా మంత్రి సోమన్న పర్యటించనున్నట్లు రొళ్ల మండల కన్వీనర్ ఈరన్న తెలిపారు. శుక్రవారం రాయదుర్గంతుమకూరు రైల్వే పనుల పురోగతిని నేరుగా పరిశీలించేందుకు కర్ణాటక పావగోడ, మడకశిరలను సందర్శించనున్నట్లు చెప్పారు. మడకశిర మీదుగా పావగడకు వెళ్లే మార్గంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్వగృహానికి చేరుకొని అనంతరం పావగడలో పనుల పురోగతిని పరిశీలించి మధ్యాహ్నం 1.గంటకు మడకశిర పట్టణ సమీపంలో జరుగుతున్న రైల్వే పనులను పరిశీలించనున్నట్లు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించి బెంగళూరుకు తిరిగి ప్రయాణించినట్లు చెప్పారు.మండలంలోని తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల కన్వీనర్ పిలుపునిచ్చారు.

## 18న సర్వసభ్య సమావేశం

బెలుగుప్ప, అక్టోబర్ 17 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం మండల పరిషత్ అధికారి లక్ష్మినారాయణ 18న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఈ సమావేశానికి ఎంపిపి పెద్దన్న, ఎంపిటిసిలు, సర్పంచులు, కో-ఆప్షన్ పెంబర్లు, మండలానికి చెందిన ప్రభుత్వ అధికారులు ప్రతి ఒక్కరు హాజరు కావాలని తెలిపారు.

## సూపర్ జీఎస్టీతో ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు

### ప్రిన్సిపల్ డా.మక్బూల్ హుస్సేన్

బుక్కపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మక్బూల్ హుస్సేన్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంతో ప్రజలకు ఎన్నో రకాల ప్రయోజనాలు చేకూరుతాయని శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మక్బుల్ హుస్సేన్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన బుక్కపట్నంలో శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మక్బూల్ హుస్సేన్ అధ్యక్షతన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుమునుపు గ్రామ పురవీధుల్లో ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీఅనంతరం ఏర్పాటుచేసిన సభలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ జీఎస్టీ వలన ప్రజలందరికీ ప్రయోజనం కలిగిందని తెలియజేశారు. గతంలో జీఎస్టీలో నాలుగు స్లాబులు ఉండేవి ప్రస్తుతం సూపర్ జీఎస్టీ తీసుకురావడం వల్ల అవి రెండు స్లాబులు మార్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కే శ్రీనివాసులు, డాక్టర్ జి ఓబులేసు, దస్తగిరి, ఆనంద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## రాయదుర్గంలో గ్రామీణ జర్నలిస్టులకు ఈనెల 17, 18 తేదీలలో శిక్షణ తరగతులు

### కళ్యాణదుర్గం జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్



జర్నలిస్టులకు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటిస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

కళ్యాణదుర్గం అక్టోబర్ 16 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణంలోని కనేకల్లు రోడ్డులో ఉన్న తృప్తి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో సి ఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 17 18 తేదీలలో రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు కళ్యాణదుర్గం లింగప్రసాద్ తెలిపారు. ఈ శిక్షణా తరగతులను గ్రామీణ విలేకరులు సద్వినియోగం చేసుకొని వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శిక్షణ నిర్వాహకులు తరగతులకు వచ్చే విలేకరులకు వసతి, భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు రోజులు శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న విలేకరులకు సర్టిఫికెట్లు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు.

03ATP16_03ATP16.qxd 16-10-2025 PM 10:50 Page 1



# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు చెక్ పెట్టేందుకే కోటి సంతకాల సేకరణ

**-ప్రజా వైద్యాన్ని కాపాడే యుద్ధంలో వైఎస్ఆర్‌సిపి ముందంజ**

**-మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్**



కార్యక్రమంలో మాట్లాడుతున్న శైలజానాథ్

**పుట్లూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలనే కూటమి కుట్రలకు చెక్ పెట్టేందుకు వైఎస్ఆర్‌సిపి రచ్చబండ – కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిందని మాజీ మంత్రి, వైఎస్ఆర్‌సిపి శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. గురువారం పుట్లూరు మండలం కడవకల్లు, సూరేపల్లి, అరకటవేముల, ఏ.కొండాపురం గ్రామాల్లో వైఎస్ఆర్‌సిపి నేతలు, కార్యకర్తలతో కలిసి ఆయన సంతకాల సేకరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వైద్య వ్యవస్థను ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లనివ్వకూడదని రచ్చబండ కార్యక్రమం ద్వారా కోటి సంతకాల సేకరణను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారన్నారు. ప్రజా వైద్యాన్ని బలహీనపరచడం, ప్రైవేట్ కాపిటలిస్టుల చేతుల్లోకి నెట్టడం చంద్రబాబు లక్ష్యమన్నారు. చంద్రబాబునాయుడు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండకట్టాలన్నారు. అధికారం కోసం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా ఇచ్చిన హామీలను అరకొరగా నెరవేరుస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ కమిటీల ద్వారా వైఎస్ఆర్‌సిపి క్రమబద్ధంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త తమ గ్రామాన్ని బాధ్యతగా తీసుకుని ప్రజలతో కలిసి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కలిసికట్టుగా పని చేసి రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడం మన అందరి బాధ్యతన్నారు. నకిలీ మద్యం వ్యవహారంతో ఆంధ్రప్రదేశ్ పరువు దేశవ్యాప్తంగా మంట కలిసిందన్నారు. దీనిపై సిబిఐ దర్యాప్తు కావాలని ఎంపి మిథున్‌రెడ్డి కోరిన మరునాడే చంద్రబాబు ఏపి పోలీసులతో సిట్ బృందాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో తెలుగుదేశం నాయకులు కీలక పాత్ర పోషిస్తున్నట్లుగా రాష్ట్రం మొత్తం చెప్పుకుంటుండగా చంద్రబాబు మాత్రం ఆ మకిలిని వైఎస్ఆర్‌సిపికి అంటగడుతూ తాను తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, పార్టీ జిల్లా, రాష్ట్ర అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, ఎంపిపిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన జె.సి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



తాడిపత్రి మండలం రావివెంకటాంపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు ఆర్‌సి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి గురువారం ఆయన నివాసానికి చేరుకుని వెంకటయ్య భౌతికాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

**నివాళులు అర్పిస్తున్న జె.సి ← ప్రభాకర్‌రెడ్డి**

## వివాహ వేడుకకు హాజరైన రమేష్‌రెడ్డి



వధూవరులను ఆశీర్వదిస్తున్న రమేష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ సమీపంలోని బొజ్జయ్య కళ్యాణమండపంలో గురువారం జరిగిన వివాహవేడుకకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## రహదారి, విద్యుత్ సౌకర్యం కల్పించాలి

**ఎంపీడీవో ఆఫీస్ వెనుక వైపు ఉన్న కాలనీ ప్రజల గగ్గోలు**

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ వెనుక ఉన్న కాలనీలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి.



రోడ్డుకు అడ్డంగా పారుతున్న మురుగునీరు

కాలనీవాసులు అధికారులకు, నాయకులకు తెలియజేసిన కనీసం స్పందించ లేదని వాపోతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నీటి మూటలు అయ్యాయని నిట్టూరు స్తున్నారు. రహదారి మరియు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని ఆ కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నారు. రిపోర్టర్స్ కాలనీలో ఉన్న విద్యుత్ స్తంభాల నుంచి కనెక్షన్లు తీసుకున్నామని వారు పేర్కొన్నారు. రిపోర్టర్స్ కాలనీ వెనకవైపు ఉన్న కాలనీలోని 45 గృహాలకు విద్యుత్ సరఫరా కోసం దాదాపు 150 నుంచి 180 మీటర్ల సర్వీస్ వైరు కావాల్సి వస్తోందని వారు తెలిపారు. ఈ విధంగా విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసుకున్నప్పటికీ వర్షాకాలంలో వైర్లు తెగిపోయి అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ 45 నివాస గృహాలకు రహదారి సౌకర్యం కూడా లేదని వారు పోయారు. కనీసం ద్విచక్ర వాహనాల సైతం వెళ్లేందుకు వీలు లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి కల్పించాలని విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని అనేకమార్లు వినతి పత్రాలను అధికారులకు అందించామని అయితే అధికారులు స్పందించలేదని తెలిపారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటు కోసం విద్యుత్ అధికారుల సైతం కలిశామని, అందుకు ఒక్కో స్తంభానికి రూ 20 వేలు దాకా ఖర్చు అవుతుందని అలా ఆరు స్తంభాలు దాకా ఏర్పాటు చేయవలసి ఉంటుందని అధికారులు తెలిపారని అందుకు కాలనీవాసులు సైతం సిద్ధంగానే ఉన్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే దృష్టి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లామని ఇంతవరకు స్పందన లేదన్నారు.

# మంత్రి నారా లోకేష్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



రైటప్ : ట్రాన్స్‌కో : మాట్లాడుతున్న కార్మిక సంఘం నాయకులు

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విద్యుత్ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం తాడిపత్రిలో కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో అన్ని జిల్లాల్లో కార్మిక సంఘాల నాయకులకు మన ప్రభుత్వం వచ్చిన వెంటనే విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, కార్మిక సంఘాల దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపుతామని మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలను గుర్తుచేశారు. రేపు జరగబోయే కార్మిక సంఘాల నాయకుల చర్చల్లో కార్మికులకు న్యాయం జరిగేలా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చర్చలు విఫలం అయితే పవర్ జాక్ నాయకుల ఆధ్వర్యంలో నిరవధిక సమ్మకు పోతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జున, పావురాల శీనయ్య, చిన్న, రవి, శరత్, రాంమోహన్‌రెడ్డి, నజీర్, ఉపేంద్ర. అనంతయ్య. తదితరులు పాల్గొన్నారు.

## పావగడలో మహర్షి వాల్మీకి విగ్రహాన్ని స్వాగతించిన వాల్మీకి సంఘం నాయకులు



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**పావగడ, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

పావగడ పట్టణంలో శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కోసం పావగడకు బుధవారం రాత్రి ఆంధ్రప్రదేశ్ నుంచి ఎనిమిది అడుగుల ఎత్తు ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహం తీసుకురావడంతో గురువారం ఉదయం పావగడ వాల్మీకి సంఘం నాయకులు బైక్ ర్యాలీతో వాల్మీకి విగ్రహాన్ని రొప్పం మారెమ్మ దేవస్థానం దగ్గర నుంచి పావగడ పట్టణానికి ఊరేగింపుగా బైక్ ర్యాలీతో ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి యువక సంఘం అధ్యక్షుడు నరసింహ కృష్ణ, గౌరవాధ్యక్షులు నరసింహమూర్తి ,పావగడ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేష్ ,వాల్మీకి జాగృతి వేదిక అధ్యక్షులు లోకేష్ పాళేగార్, డిసిసి బ్యాంక్ శ్రీనివాస్, బేకరీ నాగరాజ్, ప్రకాష్ , ఆటో సతీష్, శీన, డ్రైవర్ నాగరాజు, నర్సింహమూర్తి, నాగ, సురేష్, అభి, తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా నేలకోటప్ప

**గుడిబండ అక్టోబర్ 16 ప్రభాతవార్త**

మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా నేలకోటప్ప గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన చిలమత్తూరు మండలం నుండి గుడిబండ మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల సమస్యల్ని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



రెవెన్యూ ఇన్స్పెక్టర్ నేలకోటప్ప

## కాకతీయ విద్యానికేతన్‌లో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం




కాకతీయ పాఠశాలలో వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శనగా ఉంచిన దృశ్యం

**ధర్మవరంటౌన్, అక్టోబరు 16 ప్రభాతవార్త**

పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్లో గురువారం ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శనగా ఉంచారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి, డైరెక్టర్లు శెట్టిపి సూర్యప్రకాశ్ రెడ్డి, పద్మలు మాట్లాడుతూ..జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉండవలెనని ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలనుమాత్రమే తీసుకోవాలని, ఆదేవిధంగా 2025 ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా మెరుగైన ఆహారాలు, భవిష్యత్తుకోసం చేతులు కలపండి అనే నినాదాన్ని అందరు పాటించి ఆరోగ్యంగా ఉండాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## గుండెపోటుతో హాస్టల్ వార్డెన్ మృతి

**కళ్యాణదుర్గం అక్టోబర్ 16 ప్రభాతవార్త**



గుండెపోటుతో మృతి చెందిన హాస్టల్ వార్డెన్ మఠం రవీంద్రనాథ్ ఠాగూర్

కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన మఠం రవీంద్రనాథ్ ఠాగూర్ గురువారం మధ్యాహ్నం అనంతపురంలో గుండెపోటుకు గురై మరణించినట్లు బంధువులు చంద్రశేఖర్ విశ్వనాథ్ తెలిపారు హాస్టల్ వార్డెన్ గా పనిచేస్తూ ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన రవీంద్రనాథ్ గుండెపోటుతో మరణించడం దురదృష్టకరమని కళ్యాణదుర్గం తాలూకా వీరశైవ సంఘం తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది అంత్యక్రియలను అనంతపురంలో ఈ నెల 18వ తేదీ ఉదయం నిర్వహిస్తున్నట్లు బంధువులు తెలిపారు.

# పచ్చని చెట్లతో పర్యావరణం సమతుల్యం



మొక్కలు నాటుతున్న అధికారులు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

పచ్చని చెట్ల కారణంగా పర్యావరణం సమతుల్యంగా ఉంటుందని దీనికోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని పెంచాలని ఎంపీడీఓ శివరాంప్రసాద్‌రెడ్డి, ఇన్‌చార్జ్ తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎస్సై మల్లికార్జునరెడ్డి సూచించారు. సత్య సాయి బాబా శతజయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కోటిమొక్కలు నాటడంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఏపిఓ మంజుల ఆధ్వర్యంలో మొక్కల నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృక్షాలను రక్షిస్తే అవి కోటి జీవరాసులకు రక్షణగా నిలుస్తాయన్నారు. భావితరాలకు భూగర్భజాలాలు అందించడమే మన లక్ష్యం కావాలని ఇందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి చెట్లుగా ఎదిగేవరకూ బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శంకర్, ఈసీ షెక్షావలి, ప్లాంటేషన్ సూపర్ వైజర్ జయరాం, టిఏలు సాయినాథ్‌రెడ్డి, ఆంజనేయులు, లక్ష్మీకర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, బిఎఫ్‌టీ నాగముణి, ఎఫ్‌ఏలు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దేవస్థానం అభివృద్ధి పనులకు విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న కొమ్మినేని కుటుంబ సభ్యులు

**నల్లచెరువు అక్టోబర్ 16. ప్రభాత వార్త**

నల్లచెరువు మండల కేంద్రంలోని శ్రీ సీతారాముల వారి పురాతన గుడి నిర్మాణం కొరకు కొమ్మునేని క్రీస్తు శేషులు గ్నేగన్న జ్ఞాపకార్థ కొమ్మినేని కుటుంబ సభ్యులు శ్రీ పాలపాటి దీన్నె ఆంజనేయస్వామి ప్రధాన అర్చకులు ఆంజనేయ దాస్. రమణమ్మ. దంపతులు సీతారాముల ఆలయ అభివృద్ధి పనుల కోసం తమ వంతు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు 30000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగేష్ కుమార్,నరసింహారెడ్డి, దశరథ రామయ్యానాయుడు, సూర్యనారాయణ, లక్ష్మీపతి,కెసి వెంకట నారాయణ,వేమయ్య,వెంకటరమణ,లక్ష్మీనారాయణ.ఎల్లప్ప,శ్రీరాములు, రామచంద్ర, రాజు,చంద్ర,రాముడు తదితరులు భక్తాదులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లు అరెస్ట్ - నగదు స్వాధీనం

**అమడగూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

మండలంలోని పూలకుంటపల్లి పంచాయతీ ఏటుగడ్డ తాండ సమీపంలో నిర్వహిస్తున్న పేకాటస్థావరంపై ఎస్ఐ ప్రదీప్‌రాజ్ సిబ్బందితో కలిసి గురువారం దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా పేకాట ఆడుతున్న మౌళాలి, రామాంజినేయులు, శంకర్, వెంకటరమణలను అరెస్ట్ చేసి వద్ద నుండి 7,400 రూపాయల నగదుతో పాటు 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా పేకాట నిర్వహించినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జన సమర్థ పోర్టల్‌పై అధికారులకు అవగాహన




అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

**అమడగూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ రమణకుమార్ సహకారంతో అమడగూరు ఎంపిడిఒ మునెప్ప అధ్యక్షతన జన సమర్థ పోర్టల్‌పై ఫీల్డ్ లెవల్ అధికారులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ జన సమర్థ పోర్టల్‌లో ప్రభుత్వ స్పాన్సర్ పథకంలో పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సమర్థ పోర్టల్ యూజర్ ఫ్రెండ్లీ పోర్టల్ ఈ పోర్టల్‌లో ఇప్పుడు ప్రధానమంత్రి ముద్ర యోజన ప్రధాన మంత్రి వివర్స్ ముద్ర యోజన పిఎంఈజీబి ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పిఎం స్వానీది సంబంధించిన రుణాలు జన సమర్థ పోర్టల్‌లో అమడగూరు మండల ప్రజలు నమోదు చేసుకోవచ్చున్నారు. ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ వేమ నారాయణ జన సమర్థ పోర్టల్ పై అవగాహన కల్పించారు ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన జన సమర్థ పోర్టల్‌లో సులభంగా నమోదు చేయవచ్చని రాయితీతో మీ ఇంటిపై సోలార్ గ్రూప్ టాప్ నిర్మించుకుని విద్యుత్ బిల్లు తగ్గించుకోవాలని తెలిపారు ఆర్థిక అత్యవసర కౌన్సిలర్ శంకర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం నూతన స్వయం ఉపాధి పథకాలు చూసినా తరహా పరిశ్రమల స్థాపించి గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు కల్పించడం సాంప్రదాయం వృతి పని వారికి గ్రామీణ మరియు పట్టణాలలో ఉన్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అమడుగురు ఏపిఎం భారతమ్మ, సిసిలు, అమడుగూరు మండలం గ్రామ సచివాలయం సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, వెటర్నరీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మండల పరిశీలకునిగా కెవి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి



ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని సత్కరిస్తున్న వైకాపా మండల కన్వీనర్ అశోక్‌వర్ధన్‌రెడ్డి

**తనకల్లు, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

కదిరి నియోజకవర్గం తనకల్లు మండల వైఎస్ఆర్‌సిపి పరిశీలకులుగా కెవి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా వెంకటరామిరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనకల్లు మండలంలో దేశాయ్ సంజీవరెడ్డి నివాసములో గురువారం వైకాపా మండల కన్వీనర్ మబ్బు అశోక్‌వర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి మహిళ మృతి

**యాడికి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామం చందన రైల్వే గేటు సమీపంలో గురువారం మద్దిలేటమ్మ అనే మహిళ రైలు కిందపడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మద్దిలేటమ్మ గురువారం మధ్యాహ్నం రైల్వే గేటు పరిసర ప్రాంతంలో తిరుగుతుండడాన్ని స్థానికులు గమనించారు. అయితే ఆమె ప్రమాదవశాత్తు మృతి చెందిందా లేదా అన్నది తెలియాల్సి ఉంది. కాగా మద్దిలేటమ్మకు 10వ తరగతి చదువుతున్న కుమారుడు వున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# ధర్మవరం పోలీసుల అదుపులో ఇద్దరు ఉగ్ర సంబంధాలున్న వ్యక్తులు..!

**- ధర్మవరం నూర్ మహమ్మద్ వాట్సాప్ చాటింగ్ ఆధారంగా గాలింపు...!**

**- ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో ఇద్దరిని అదుపులోకి తీసుకుని ధర్మవరం తరలింపు**

**ధర్మవరం,అక్టోబర్15,ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో ఆగస్టు నెలలో ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్న నూర్ మహమ్మద్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అతని మొబైల్ ఫోన్లో వాట్సప్ ద్వారా ఛాటింగ్ సాగించి అతనితో సంబంధాలున్న వారి కోసం పోలీసులు గాలించారు. ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్న వారందరిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా వారం రోజుల క్రితం ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్న వారి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు వెళ్లాయి. అక్కడ ఇద్దరు ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్న వారిని అదుపులోకి తీసుకుని ధర్మవరానికి తీసుకువచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ధర్మవరం పట్టణానికి చెందిన కొత్వాల్ నూర్ మహమ్మద్ పాకిస్తాన్కు చెందిన నిషేధిత ఉగ్రవాద సంస్థలతో వాట్సాప్, కాల్స్ చేసిన అతనిని ఆగస్టు 16వతేదిన పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ విషయంపై అప్పట్లో ధర్మవరంలో ఉగ్ర కదలికలపై ప్రజలు భయాందోళన చెందారు. నూర్ మహమ్మద్ ఉగ్రవాద సంస్థలతో వాట్సాప్ ఛాటింగ్ చేయడంతో వాటి ఆధారంగా పోలీసులు ఎవరెవరితో ఛాటింగ్ చేశాడు, వారి అడ్రస్లు, వారికి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఎంత వరకు ఉన్నాయి తదితర వాటిని ఇప్పటికే సమాచారాన్ని పూర్తిగా సేకరించారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్న వారి ఆచూకి తెలుసుకున్న ధర్మవరం పోలీసులు వారంరోజుల క్రితం ఆయా రాష్ట్రాలకు వెళ్లి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వారిని ధర్మవరం డీఎస్పీ కార్యాలయానికి తీసుకువచ్చి రహస్యంగా విచారిస్తున్నట్లు తెలిసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుంచి ఒకరిని, మహారాష్ట్ర రాష్ట్రం నుంచి ఒకరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి ద్వారా ఇంకా ఎంతమంది ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయో విచారిస్తున్నారు. త్వరలోనే పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్న వారిని అందరిని జల్లెడ పట్టేందుకు పోలీసులు పక్కా ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం.

**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**

హిందూపురం బ్రాంచ్(1933), గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టిటిడి ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా - 515201. E-

(APPENDIX-IV) **స్వాధీనత ప్రకటన** (Rule 8 (1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **తేది.14.07.2025న** జారీ చేసిన నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన **తేది.30.06.2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.31,70,805.92** పై (అక్షరాల ముప్పై ఒక లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల అయిదు రూపాయల తొంభై రెండు పైసలు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు అయిన మెసర్స్ శ్రీ వినాయక ఫర్నీచర్ & ఇంటీరియర్స్ ప్రొప్రయిటర్: శ్రీ పి.వేణుగోపాల్,** తండ్రి: పి.వెంకటరామప్ప, **శ్రీ పి.వెంకటరామప్ప,** తండ్రి: పి.రంగప్ప వారిని కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూలుతో కలిపి చదువుకోవల్సిన సదరు యాక్టు యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువన వివరించిన ఆస్తులను **తేది.15-10-2025న** స్వాధీనత తీసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా **తేది.31-09-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.25,81,810.17** పై (అక్షరాల ఇరవై అయిదు లక్షల ఎనభై ఒక వేల ఎనిమిది వందల పది రూపాయల పదిహేడు పైసలు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏమైన మొత్తములు చెల్లించినచో తీసివేయబడును. స్వాధీనత నోటీసు నాటికి చెల్లించవలసిన **బకాయి మొత్తం రూ.25,81,810.17** పై (అక్షరాల ఇరవై అయిదు లక్షల ఎనభై ఒక వేల ఎనిమిది వందల పది రూపాయల పదిహేడు పైసలు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు చెల్లింపు చేయు తేది వరకు చెల్లించవలెను.

చట్టం యొక్క సెక్షన్ 13(8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్థి విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

శ్రీసత్యసాయి జిల్లా, గోరంట్ల మండలం, గోరంట్ల పొలం మరియు పంచాయితీ, గుమ్మయ్య గారిపల్లి, కదిరి రోడ్డు, సమీప డోర్ నెం.7/25, సర్వే నెం.46-5తో గల 484.00 చ॥గ॥లు లేదా 10.00 సెంట్లు విస్తీర్ణంలో గల నివాస ఓపెన్ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు:** మసాల అన్వర్ మరియు ఇతరుల ఆస్తి, **పడమర:** జి.వెంకటప్ప గారి ఆస్తి, **ఉత్తరం :** జి.ఆదెప్ప గారి భూమి. **దక్షిణం :** హిందూపురం - కదిరి రోడ్డు.

తేది : 15-10-2025 | సం/- అధీకృత అధికారి

ప్రదేశం: హిందూపురం | ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**

హిందూపురం బ్రాంచ్(1933), గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టిటిడి ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా - 515201. E-Mail : iob1933@iob.in

(APPENDIX-IV) **స్వాధీనత ప్రకటన** (Rule 8 (1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **తేది.14-07-2025న** జారీ చేసిన నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన **తేది.30-06-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.16,61,798.28** పై (అక్షరాల పదహారు లక్షల అరవై ఒక వేల ఏడు వందల తొంభై ఎనిమిది రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారు అయిన మెస్సర్స్ కెవిఆర్ మార్కెటింగ్ ప్రొప్రయిటర్: కె.శ్రీపతి,** తండ్రి: కెసి వెంకటరమణ వారిని కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూలుతో కలిపి చదువుకోవల్సిన సదరు యాక్టు యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువన వివరించిన ఆస్తులను **తేది.15-10-2025న** స్వాధీనత తీసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా **తేది.30-09-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.17,20,274.28** పై (అక్షరాల పదిహేడు లక్షల ఇరవై వేల రెండు వందల డెబ్బై నాలుగు రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏమైన మొత్తములు చెల్లించినచో తీసివేయబడును. స్వాధీనత నోటీసు నాటికి చెల్లించవలసిన **బకాయి మొత్తం రూ.17,20,274.28** పై (అక్షరాల పదిహేడు లక్షల ఇరవై వేల రెండు వందల డెబ్బై నాలుగు రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు చెల్లింపు చేయు తేది వరకు చెల్లించవలెను.

చట్టం యొక్క సెక్షన్ 13(8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్థి విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

శ్రీ సత్యసాయి జిల్లా-515201, హిందూపురం మున్సిపాలిటీ, సమీప డోర్ నెం.22-10-230, పైప్‌లైన్ రోడ్డు, సుందరం కూల్ డ్రింక్స్ లేఅవుట్ వెనుక, సర్వే నెం.223-2, ప్లాటు నెం.8, 9లోని 5.50 సెంట్లు విస్తీర్ణంతో గల ఆస్తి. **ప్లాటు నెం.8కు హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.9 స్థలం, **పడమర :** ప్లాటు నెం.7 స్థలం, **ఉత్తరం :** యేటి కాలువ, **పడమర :** 20 అ॥ల వెడల్పు రోడ్డు. **ప్లాటు నెం.9కు హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.10 స్థలం, **పడమర :** ప్లాటు నెం.8 స్థలం, **ఉత్తరం :** యేటి కాలువ, **పడమర :** 20 అ॥ల వెడల్పు రోడ్డు.

తేది : 15-10-2025 | సం/- అధీకృత అధికారి

ప్రదేశం: హిందూపురం | ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

04ATP16_04ATP16.qxd 16-10-2025 PM 10:40 Page 1



## ఘనంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జన్మదిన వేడుకలు

### - పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు



. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు




ఎమ్మెల్యే ప్రతిమతో తయారు చేసిన కేక్

గుంతకల్లు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు ముక్కన్న గారి గుణ శేఖర్ ఆధ్వర్యంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వా సుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంజి, నాయకులు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, శివన్న, హనుమంతు, కొట్టాల కృష్ణ, విజయ రామరాజు, కేఎల్ శ్రీనివాసులు, చికెన్ జగన్, రఘు, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తున్న పయ్యావుల సోదరులకు కృతజ్ఞతలు

**కూడేరు, అక్టోబర్ 16 ప్రభాత వార్త**

స్థానిక మండల కేంద్రంలోని కూడేరు బస్టాండ్‌లో గత కొద్ది రోజుల నుండి డ్రైనేజీ మురికి కాలువ నుండి నీరు బయటకు ప్రవహించడంతో స్థానిక గ్రామ ప్రజలు మరియు ప్రయాణికులు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు ఆదివారం జరిగిన తెదేపా సీనియర్ నాయకుని కూతురు వివాహ వేడుకకు హాజరైన సందర్భంగా, గ్రామపంచాయతీ సర్పంచ్ లలితమ్మ రోడ్డుపై ప్రవహించే డ్రైనేజీ మురికి నీరును వెంటనే అరకట్టే విధంగా చర్యలు తీసుకోవాలనే విజ్ఞప్తి మేరకు ఆయన త్వరగా పనులు చేపట్టాలని ఆదేశించడంతో గురువారం రోజున బస్టాండ్ యందు మురికి నీరును తొలగించేందుకు పైప్ లైన్ ద్వారా మురికి నీటి నిల్వను లేకుండా చేయడంతో గ్రామ ప్రజలు,ప్రయాణికులు, వాహనదారులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సర్పంచ్ లలితమ్మను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భర్త ఈశ్వరయ్య మాట్లాడుతూ పయ్యావుల శ్రీనివాసులు అన్న ఆదేశాలతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని వెంటనే బస్టాండ్ యందు డ్రైనేజీ పనులు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో వెంటనే పనులను చేపట్టడం జరిగిందని. ప్రజల పక్షాన పయ్యావుల సోదరులు ఎప్పుడూ అండగా ఉంటారని తమ గ్రామపంచాయతీ ప్రజల తరఫున పయ్యావుల సోదరులకు మరియు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికి గ్రామ పంచాయతీ ప్రజలు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



డ్రైనేజీ పనులను చేయిస్తున్న పయ్యావుల శ్రీనివాసులు



పెళ్లి కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

## 18 వ తారీకు జరిగే సూపర్ జీఎస్టీ కార్యక్రమానికి సోలార్ వందర్లు సహకరించాలి

### సోలార్ వండర్లకు అవగాహన కల్పించిన ఎస్ఈ శేషాద్రి కుమార్




సోలార్ వందర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈ శేషాద్రి కుమార్



సమావేశంలో పాల్గొన్న సోలార్ వెండర్లు సిబ్బంది

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 16 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో 18 వ తారీఖున సూపర్ జీఎస్టీ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న సోలార్ వందర్లు పూర్తి సహకరించాలని ట్రాన్స్కో ఎస్సీ శేషాద్రి కుమార్ చెప్పారు గురువారం ట్రాన్స్కో కార్యాలయం లో ని సమావేశం భవనంలో సోలార్ వందర్లకి పలు రకాల సూచనలు ఆ యన ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా 123 మంది పలు రకాల పేర్లతో సోలార్ వెన్డర్ లైసెన్స్ పొందా రన్నారు. అలాగే ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 48 911 ఇన్సులేషన్ జరుగుతు న్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆశయాల మేరకు ఈనెల 30 తారీఖు లోగా మరో రెండు వేల కనెక్షన్లు కనెక్షన్లు ఇవ్వడానికి వెండర్లు పూర్తిగా ముగ్గు చూపాలన్నారు. అయితే వండర్లకు కావలసిన సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని ఆయన అన్నారు . ప్రభుత్వం చేపడుతున్న సూపర్ జీఎస్టీ కార్యక్రమంలో మన సోలార్ వెండర్లు కూడా ప్రజలకు సోలా ర్ కనెక్షన్లపై పూర్తి అవగాహన చేసే విధంగా స్టాళ్లు ఏర్పాటు చేసుకునేకి అవకాశం ఉందన్నారు. అలాగే వినియోగదారులకు 78 వేల రూపాయలు సబ్సిడీతో పాటు బీసీ కమ్యూనిటీకి చెందిన వారికి మరో 20 సబ్సిడీ అదనంగా వస్తుందని ఆయన చెప్పారు. ఏది ఏమైనా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకానికి మన వంతు సహకారంగా అనంత పూర్ జిల్లా ప్రథమ స్థానంలో ఉండే విధంగా సోలార్ కనెక్షన్ కు వందర్లు పూర్తి సహకరించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఈ ఈ రమేష్, ఏడి ఈ రామకృష్ణ, శ్రీనివాసులు చంద్రశేఖర్ తో పాటు కార్యాలయ సిబ్బంది అనేకమంది సోలార్ వెండర్లు పాల్గొన్నారు.

## గుండెపోటుతో బిసి హాస్టల్ వార్డెన్ మృతి



హాస్టల్ వార్డెన్ రవీంద్రనాథ్ ఠాగూర్ ( ఫైల్ ఫోటో )

అనంతపురం అక్టోబర్ 16 ప్రభాతవార్త

అనంతపురం పట్టణంలో హౌసింగ్ బోర్డ్ సమీపంలో ఉన్న బిసి డి ఎన్ టి హాస్టల్ వార్డెన్ రవీంద్రనాథ్ ఠాగూర్ (60) గురువారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన జిల్లా కేంద్రంలో బళ్లారి రోడ్డులో నివాసం ఉంటూ వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయము బస్సులో బెంగళూరుకు బయలుదేరు వెళ్లారు. చిక్కబల్లాపురం సమీపం కు వెళ్లగా అక్కడ చెస్టులో నొప్పి రావడంతో బెంగళూరులో ఉంటున్న డ్రైవర్ మురళి కి ఫోన్ చేసి త్వరగా రావాలని చెప్పి లోకేషన్ కూడా షేర్ చేయడం జరిగింది. అయితే నొప్పి ఎక్కువ కావడంతో మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల మధ్యలో మరొక డ్రైవర్ కు ఫోన్ చేసి త్వరగా రావాలని చెప్పి దేవనహళ్లి దగ్గర బస్సు దిగారు. ఆ డ్రైవర్ వచ్చి చూసేసరికి ఆయన నిలబడటానికి కూడా చేతకాక కింద పడిపోయారు. వెంటనే అక్కడే ఉన్న శిరిడి సాయి ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పుడు డాక్టర్లు పరీక్షించి మృతి చెందాలని తెలియజేశారు. అప్పుడు మరొక డ్రైవర్ మురళి కూడా అక్కడికి చేరుకొని విషయాన్ని వార్డెన్ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఆయన మృతి దేహాన్ని అక్కడ నుండి తన స్వగృహానికి రాత్రి తీసుకువచ్చారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

**వార్డెన్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఉద్యోగ ప్రస్థానం :** 1992 జూలై 19న బీసీ హాస్టల్ వార్డెన్ గా ఉరవకొండలో జాయిన్ అయ్యారు. ఆ తర్వాత పాత కొత్తచెరువు, గుంతకల్లు, తిరిగి పాత కొత్త చెరువులో పనిచేస్తూ అనంతపురం బిసి డిఎన్ టి హాస్టల్ కు బదిలీ అయ్యారు. అక్కడ దాదాపు మూడేళ్లు గా పనిచేస్తున్నారు. ఆయన విధి నిర్వహణలో నిబద్ధతగా పనిచేస్తూ రెండుసార్లు ఉత్తమ వార్డెన్ గా అవార్డులు కూడా అందుకున్నారు. 2027 మే లో పదవీ విరమణ పొందాల్సి ఉండేది. ఈ నేపథ్యంలో ఆయన గుండెపోటుతో మృతి చెందారు.

కుటుంబ సభ్యులకు పరామర్శ: వార్డెన్ రవీంద్రనాథ్ ఠాగూర్ గుండెపోటుతో మృతి చెందడంతో బీసీ వెల్ఫేర్ అధికారులు, వార్డెన్లు, ఉద్యోగులు షాక్ కు గురయ్యారు. ఉరవకొండ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ మస్తాన్ ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ,ధైర్యం చెప్పారు.

## బ్యాడ్మింటన్, వాలీబాల్ జట్ల ఎంపిక



బ్యాడ్మింటన్‌కు ఎంపికైన బాలికల జట్టు

అనంతపురం సిటీ, అక్టోబర్ 16 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు బ్యాడ్మింటన్, వాలీబాల్ జట్లను బుధవారం ఎంపిక చేశారు. బ్యాడ్మింటన్ అండర్-19 విభాగానికి సంబం ధించి జిల్లా జట్టు ఎంపికకు 60 మంది క్రీడాకారులు హాజరయ్యా రు. అమ్మాయిల విభాగంలో అన్విత, హిమబిందు, సన్నిధి, విజయలక్ష్మి, దీక్షితలు ఎంపిక కాగా స్టాండ్ బాయ్‌గా కాంక్షరెడ్డి, మహిళలు ఎంపిక య్యారు. అదే విధంగా బాలుర విభాగంలో యువరాజ్, జతిన్‌సాయిరెడ్డి, అఖిల్, రిత్విక్, కార్తిక్ కుమార్‌రెడ్డి ఎంపిక కాగ, యువరాజ్, సిద్ధార్థ చార్యులు ఎంపికయ్యారు. అదే విధంగా డిఎస్ఎ స్టేడియంలో నిర్వహించిన అండర్-19 వాలీబాల్ బాలురు బాలికల జట్లను ఎంపిక చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు, శకుంతల, లక్ష్మినారాయణ, సుహాసిని, వ్యాయామ ఉపాధ్యా యులు శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, ప్రవీణ్‌బాబు, రాజమ్మ, విజయలక్ష్మి, లతాదేవి, ఆంజినేయులు, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా బ్రెడ్లు, పండ్లు పంపిణీ



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న రాయల్ వెంకటేష్

గుంతకల్లు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జన్మదినం సందర్భంగా గురువారం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. 10వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ రాయల్ వెంకటేష్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది రోగులకు పంపిణీ చేశారు. అంతకు ముందు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్లు, వైద్యుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

## హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఫర్ బెట్టర్ ఫ్యూచర్ అనే థీమ్‌తో ప్రపంచ ఆహార దినోత్సవం 2025



హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఫర్ బెట్టర్ ఫ్యూచర్ కార్యక్రమంలోని దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

నగరంలోని ఎస్సీ డిగ్రీ, పిజి కళాశాలలో ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఫర్ బెట్టర్ ఫ్యూచర్ అనే థీమ్‌తో ప్రపంచ ఆహార దినోత్సవం 2025 బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగ ప్రొఫెసర్, మైక్రోబయాలజీ హెడ్ బోస్ ఛైర్ పర్సన్ డా.ఎస్.అనిత ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు సానుకూల దృక్పథంతో జీవించాలి, హానికరమైన ఆహారపు అలవాట్లను దూరం పెట్టి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చు కోవాలని సూచించారు. ధ్యానం (మెడిటేషన్) ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని వివరించారు. కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం పట్ల శ్రద్ధ చూపాలని, సరైన ఆహారపు నియమాలు పాటించడం ద్వారా విద్యలో మరియు జీవితం లో విజయవంతమవ్వవచ్చని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్. ఎ.వి. ప్రసాద్ మాట్లాడుతూ. .విద్యార్థు లు క్రమబద్ధమైన ఆహారపు నియమాలను పాటించాలి. ఇది వారి మానసిక మరియు శారీరక ఆరోగ్యాభివృద్ధికి దోహదపడటం తో పాటు చదువుపై ఏకాగ్రత పెంపొందించడంలో కూడా ఎం తో ఉపయోగకరమని సూచిం చారు. ఈ కార్యక్రమంలో బ యోటెక్నాలజీ విభాగా ధిపతి డా.ఎస్. రిజ్వానా, ఫుడ్ టెక్నా లజీ విభాగాధిపతి జి.సాయి ప్రీతీ, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నా రు. అనేక కళాశాలల నుండి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శి ంచారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ విభాగ అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

## పీవీకేకే ఐటీలో ప్రాంగణ నియామకాలు

అనంతపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలోని పివికెకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బెంగళూరుకు చెందిన ప్రసిద్ధ సంస్థ కోజెంట్ ఆధ్వర్యంలో పూల్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ అక్టోబర్ 17, 18 తేదీలలో (శుక్రవారం, శనివారం) నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో 2020, 2021, 2022, 2023, 2024 మరియు 2025పాస్ అవుట్ బ్యాచ్‌లకు చెందిన బిటెక్, ఏదైనా డిగ్రీ, ఏదైనా పీజీ విద్యార్థులు పాల్గొనవచ్చునన్నారు. ఎంపికైన అభ్యర్థులకు సంవత్సరానికి 2.5 లక్షల నుండి 3లక్షల వరకు జీతం లభించనుందన్నారు. ఎంపిక ప్రక్రియలో ప్రీప్లేస్‌మెంట్ టాక్, స్క్రీనింగ్ రౌండ్, హెచ్ఆర్ ఇంటర్వ్యూ దశలు ఉంటాయి. ఎంపికైన అభ్యర్థులకు జాబ్ లొకేషన్ బెంగళూరుగా నిర్ణయించబడింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు మాట్లాడుతూ..మా విద్యార్థులకు ప్రతిష్ఠాత్మక కంపెనీలలో ఉద్యోగావకాశాలు కల్పించడమే మా ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ క్యాంపస్ డ్రైవ్ ద్వారా అనేకమంది విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని ఆశిస్తు న్నాము అని తెలిపారు. కళాశాల ఛైర్మన్ డా. పల్లె కిషోర్ రెడ్డి గారు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్లేస్‌మెంట్ డీన్ డా.సి.భాను కిరణ్ సమన్వయం చేస్తున్నారు.

## పరిపాలనాధ్యక్షుడు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

### - గుమ్మనూరు జయరాం రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించాలి

### - ఘనంగా గుమ్మనూరు జయరాం జన్మదినోత్సవ వేడుకలు




ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జన్మది నోత్సవ కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం.

పామిడి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

రాజకీయాల్లో అపార అనుభవం గడించిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రాజకీయ ఉద్దండుడుగా ప్రఖ్యాతిగాంచి మంచి పరిపాలనాధ్యక్షుడుగా గుర్తింపు పొందారని టిడిపి నేతలు కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, జింకల సంజీవకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జన్మదినోత్సవాన్ని పురష్కరిం చుకుని గురువారం ఆపార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న అనంతరం ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాభ్యున్నతికి పాటుపడుతూ ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఈనేపద్యంలో గుంతకల్లు ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాం నియోజకవర్గ అభివృద్ధి పార్టీ నిర్మాణానికి ఎనలేని కృషి చేస్తున్నారని కొని యాడారు. భవిష్యత్తు ఎన్డీఏదే అని రాబోవు ఎన్నికల్లోనూ కూటమి విజయాన్ని సాధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, గుంతకల్లు ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాం తిరిగి బాధ్యతలు చేప డుతారన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి శ్రేణు లకు ఎలాంటి సమస్యలెదురైతే నా తక్షణం స్పందిస్తూ వారికి అ ండగా నిలుస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం భవిష్య త్తులో రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు దేవుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మన స్ఫూ ర్తిగా వేడుకుంటున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు బొమ్మా మోహన్, నల్లబోతుల శ్రీనివాసులు, హూసే న్ఫీర, కండ్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, బాబా ఫకృద్దీన్, బాలరాజు, శ్రీరాములు, పి.కొండా పురం శ్రీనివాసులు, రాజు, సుంకప్ప, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను రక్షించుకోవడం మన అందరి బాధ్యత !




కేజీబీ వివి స్కూల్‌లో సేవ్ సేవ్ ద గర్ల్ చైల్డ్ కార్యక్రమం లోని ఓ దృశ్యం

రాప్తాడు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కేజీబీ వివి స్కూల్‌లో సేవ్ సేవ్ ద గర్ల్ చైల్డ్ అను కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్ఓ శివ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశము ఎదుర్కొనుచున్న సమస్యలలో ఆడపిల్లలను రక్షించడం సమాజములో స్త్రీ పురుష నిష్పత్తి సమంగా ఉండాలి. అట్లు లేనపుడు లైంగిక వేధింపులు, అత్యాచారములు జరిగే అవకాశము వున్నది. ఆడపిల్లలు ఏ రంగములో అయినా అబ్బాయిలతో సమంగా వుంటున్నారు. సమాజములో అమ్మాయిలు అబ్బాయిల కంటే ఎక్కువ వినయ విధేయత కలిగి ఉంటారు.

తల్లితండ్రుల పట్ల శ్రద్ధ వహిస్తారు. ప్రతి పురుషుడు తన భార్య వేరొకరి కూతురని, అదేవిధంగా తన కూతురు భవిష్యత్తులో ఇంకొకరి భార్య అని భావి చాలి. స్కానింగ్ సెంటర్ లలో లింగ నిర్ధారణ చట్టము కటినంగా అమలు చేయాలి. అపుడే భ్రూణ హత్యలు తగ్గుతాయి. ఆడపిల్లలను రక్షించటానికి భారత ప్రభుత్వము 2015 లో " భేటీ బచావో, భేటీ పడావో" అనే పథకం ప్రవేశ పెట్టినది. సమాజము దేశ అభివృద్ధి కోసము ఆడపిల్లలను ప్రేమించాలి, రక్షించాలి, కాపాడాలి అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ ముత్యాలమ్మ, ఎంపీహెచ్ఎస్ అరుణ ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమల త, ఎం.ఎల్ హెచ్‌పి లక్ష్మి, ఎంపిహెచ్ఏ.నారాయణ స్వామి పాల్గొన్నారు.

## డిప్యూటీ డెమో త్యాగరాజుకు హెచ్.ఈ.ఈ.ఓ .గా పదోన్నతి



ఉన్నతాధికారి నుండి పదోన్నతి పత్రాలు పొందుతున్న హెచ్ ఈఈ ఓ త్యాగరాజు

అనంతపురం వైద్యం,

అక్టోబర్ 16 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా జిల్లావైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం లో మాస్ మీడియా విభాగం లో డిప్యూటీ డెమోగా పనిచేయుచున్న ఎం త్యాగరాజు పదోన్నతపై ఇదే కార్యాలయం లో పి ఓ డి టి విభాగం నందు హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ గా (హెచ్ ఈ ఈ ఓ )పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా పి ఓ డి టి డా సురేష్ బాబు ను కలిసి రిపోర్ట్ చేసుకొన్నారు పదోన్నతి పొందిన త్యాగరాజు ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి,కార్యాలయంలోని పలు విభాగాల అధికారులు మరియు ఇతర సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోషణ మాస ఉత్సవాలు నిర్వహించిన సూపర్వైజర్ ఝాన్సీ రాణి



మాట్లాడుతున్న సూపర్వైజర్ ఝాన్సీ రాణి

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 16 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని ఐసిడిఎస్ కార్యాలయం పరిధి లోనున్న పంతు లమ్మ కాలనీ లో గురువారం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసవోత్సవాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ అంగ న్వాడి పరిధిలోని చిన్నపిల్లలు వారి తల్లి మరియు గర్భవతులు పోషక ఆహారం తీసుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఎస్ ప్రమీల, హెల్పర్ కే ప్రభావతి అంగన్వాడి పరిధిలోని పిల్లలు గర్భవతులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యంగా జీవించండి

### - అంగన్‌వాడి కార్యకర్త జే.ఎల్.నారాయణమ్మ

### - చేతుల శుభ్రతపై చిన్నారులకు అవగాహణ



చేతుల శుభ్రతపై అవగాహణ కల్పిస్తున్న దృశ్యం

పామిడి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ఆరోగ్యమే మహాబాగ్యం అని పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యంగా జీవించాల్సి న అవసరం ఎంతైనావుందని అంగన్‌వాడి కార్యకర్త జే.ఎల్.నారాయణమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని ధుర్గమ్మవీధి అంగన్‌వాడి కేంద్రం నందు పోషక మాసోత్సవాన్ని పురష్కరించుకుని గురువారం చేతుల శుభ్రతపై చిన్నారులకు అవగాహణ కల్పించారు. ఈసందర్భంగా అంగన్‌వాడి కార్యకర్త జే.ఎల్. నారాయణమ్మ మాట్లాడుతూ ఏదైనా వంట చేయటానికి ముందు తరువాత, ఆహారాన్ని భుజించే ముందు తరువాత, మల మూత్ర విసర్జన తరువాత చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. వ్యాధులు ఇన్ఫెక్షన్ల వ్యాప్తిని నివారిం చటంలో చేతుల పరిశుభ్రతపై యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించటమే కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యం అన్నారు. ఎప్ప టికప్పుడు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తే రోగాలు ధరికి చేరవని తద్వార ఆరోగ్యవంతమైన జీవి తాన్ని గడపవచ్చని తెలియ ఙజేస్తూ ప్రతిఒక్కరూ చేతులను శుభ్రం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ అం గన్ వాడి కార్యకర్తల ప్రేమ కుమారి, గర్భనీలు, బా లింతలు, చిన్నారులు, స్థానిక ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.